ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.11.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు సాయంత్రం భారతీయ కళా మహోత్సవం రెండో ఎడిషన్ ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు.

2. ‘తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్’ సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవాలు ఈ సాయంత్రం హైదరాబాద్‌లో ప్రారంభం అవుతాయి.

3. కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రల్హాద్ జోషి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులపై తెలంగాణలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకంపై చర్చించారు.

4. రెండేళ్లలో సాధించిన ప్రగతి , రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలను ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

రాష్ట్రపతి:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే భారతీయ కళా మహోత్సవం రెండో ఎడిషన్ ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. అనంతరం రాజ్ భవన్ లో రాత్రి బస చేస్తారు. అనంతరం , పుట్టపర్తికి బయలుదేరి వెళతారు. కాగా, హైదరాబాద్ లో పశ్చిమ భారతం ఇతివృత్తంతో ఈసారి భారతీయ కళా మహోత్సవం జరుగుతోంది. గుజరాత్ , మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా రాష్ట్రాలతో పాటు, దాద్రా నగర్ హవేలి , డామన్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల సాంస్కృతిక , పర్యాటక, కళా, సాహిత్య వేదికగా ఈ ఉత్సవాలు ఉంటాయని రాష్ట్రపతి భవన్ అధికారులు వెల్లడించారు.

ఈ సందర్భంగా పలువురు పద్మ పురస్కార గ్రహీతలు , ప్రముఖ సాహితీ వేత్తలు , తమ ప్రాంతాల కళా సాహితీ ప్రాధాన్యతను ప్రస్ఫుటంగా తెలియజేస్తారు. కాగా ఆయా రాష్ట్రాల విశేష కళా రూపాల ప్రదర్శన, ప్రత్యేక హస్త కళలు, చేనేతల విక్రయాలు ఏర్పాటు చేయటంతో పాటు, హస్తకళా రూపాల తయారీపై డెమోలు నిర్వహిస్తారు.

------MSL

కనెక్ట్

'తెలంగాణ-నార్త్ఈస్ట్ కనెక్ట్' సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవాలు ఈ సాయంత్రం హైదరాబాద్‌లో ప్రారంభం అవుతాయి. రెండు విడతల్లో ఈ వేడుకలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. తెలంగాణ , ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్ , అస్సాం, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపురల మధ్య సాంకేతిక , సాంస్కృతిక పరిజ్ఞానాన్ని ఇచ్చి పుచ్చుకోవడం ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యం. మొదటి దశ ఉత్సవాలు ఈరోజు నుంచి ఎల్లుండి వరకు జరుగుతాయి. ఇందులో కళా ప్రదర్శనలు , సాహిత్య చర్చలు, ఫిల్మ్ ఫెస్టివల్ మహిళా సాధికారత , క్రీడలు, యువత ప్రాధాన్యతలు.. తదితర అంశాలపై కార్యక్రమాలు ఉంటాయి. రెండో విడతలో రాజ్‌భవన్‌లో ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు ఉత్సవాలు , క్షేత్రస్థాయి సందర్శన ఉంటాయి. వైద్యం , ఆరోగ్యం, ఫార్మా, లైఫ్ సైన్సెస్ , ఐటీ వంటివాటిపై ప్యానల్ చర్చలు కొనసాగుతాయి. 27న రాజ్‌భవన్‌లో ముగింపు వేడుకతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈరోజు జరిగే ప్రారంభోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల మంత్రులు హాజరవుతారు.

డెస్క్

భేటీ

హైదరాబాద్ లోని ఓ హోటల్ లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రల్హాద్ జోషితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు బ్రేక్

ఫాస్ట్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఎక్కడాలేని విధంగా రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి , ముఖ్యమంత్రి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీఎన్

జోషి

వరి ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొత్త గోదాములు నిర్మిస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు , ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్ర ల్హాద్ జోషి అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన డివిజనల్ అధికారి కార్యాలయ నూతన భవనాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో కలిసి కేంద్రమంత్రి జోషి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు FCI ఆవరణలో ఉన్న గోదాములు , సౌకర్యాలను పరిశీలించారు.

పిటిసి, నల్గొండ

మన్ కీ బాత్

ప్రధానమంత్రి నరేంద్రమోది ఈనెల 30వ తేదీన ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ , విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటారు. ఇది నెలవారీ రేడియో కార్యక్రమంలో 128వ సంచిక. ఈ కార్యక్రమానికి సంబంధించి తమ ఆలోచనలను , సూచనలను ప్రజలు 1800-11-7800 టోల్-ఫ్రీ నంబర్ ద్వారా సమర్పించవచ్చు. నరేంద్రమోదీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరం ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ప్రజలు 1922 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి , SMSలో వచ్చిన లింక్‌ను

అనుసరించి ప్రధానమంత్రికి నేరుగా తమ సూచనలను తెలియజేయవచ్చు. రాబోయే సంచిక కోసం సూచనలు ఈనెల 28 వరకు స్వీకరిస్తారు.

NSD

నిధులు

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులు విత్తనాలు , ఎరువులు కొనుగోలు చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు బెంద్రం భారతి రెడ్డి చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ.....

బైట్ - భారతి రెడ్డి

పిటిసి, సిరిసిల్ల

భట్టి

రెండేళ్లలో సాధించిన ప్రగతి , రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలను ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వచ్చేనెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో.. నిన్న ప్రజాభవన్‌లో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , సీతక్క, శ్రీధర్‌బాబు లతో కలసి అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులతో ఏర్పాటు చేసిన ‘2047 విజన్ డాక్యుమెంట్’ వార్‌రూమ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్య సాధన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ కల అని , ఆ కల సా కారానికి ప్రతి ఒక్కరం ఆలోచిస్తున్నామని చెప్పారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ISB తో అధికారిక ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటికే వివిధ శాఖల నుంచి నోడల్ ఆఫీసర్లను నియమించి వారి ద్వారా వచ్చిన సమాచారం మేరకు ISB బృందం ప్రాథమిక కసరత్తు పూర్తి చేసిందన్నారు. వీలైనంత తొందరగా విజన్ డాక్యుమెంట్ ను తుది దశకు తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మంచి

వాతావరణం, నైపుణ్యం కలిగిన మానవ వనరులున్నాయని , ఫార్మా, ఐటీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా ఉందని ఆయన అన్నారు.

పీఎస్

శ్రీధర్ బాబు

"స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా"గా తెలంగాణను మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ , మెషిన్ లెర్నింగ్ , క్వాంటం కంప్యూటింగ్ లో తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. నిన్న గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన "స్కిల్ కాన్వకేషన్ ఇన్ ఐటీ/ఐటీఈఎస్ సెక్టార్ & ఏఐ, డిజిటల్ టెక్నాలజీస్ హ్యాకాథాన్ 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రెండేళ్లలోనే 40 శాతానికి పైగా అంతర్జాతీయ కంపెనీలు "జనరేటివ్ ఏఐ" ను తమ కోర్ వర్క్ లో భాగం చేసుకున్నాయన్నారు. "ఏఐ" వల్ల ఉద్యోగాలు పోతాయన్నది అపోహ మాత్రమే అని , అది కేవలం ఉద్యోగాల స్వరూపాన్ని మాత్రమే మారుస్తుందన్నారు.

పీఎస్

దామోదర

అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని అధికారులను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఆసుపత్రుల సూపరింటెంటెంట్లు, డీఎంహెచ్ఓలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లతో మంత్రి నిన్న సమీక్ష జరిపారు. రాష్ట్రంలో ఇప్పటికే జనరల్ , జిల్లా ఆసుపత్రుల్లో జెరియాట్రిక్ వార్డులు ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను అవసరమైనప్పుడు మరో ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రమే రిఫర్

చేయాలని ఆదేశించారు. డీఎంహెచ్‌ఓలు , సూపరింటెండెంట్ల హాజరును ప్రభుత్వం పర్యవేక్షిస్తోందని, సిబ్బంది హాజరును వారు పర్యవేక్షిస్తున్నారో లేదో కూడా చూస్తున్నామని తెలిపారు.

పీఎన్

సీతక్క

రాష్ట్రంలో వచ్చే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి కొత్త మహిళా విధానాన్ని తీసుకువస్తామని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. నిన్న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన మహిళా రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

డెస్క్